ప్రకాశం జిల్లా తేది:19.09.2022

మహిళా పోలీసుల విధివిధానాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వార దిశానిర్దేశం చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపిఎస్.,గారు.

క్షేత్ర స్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రజలు ఫేక్ లోన్ యాప్ ల బారిన పడకుండా అవగాహన కల్పించాలని ఆదేశాలు.

వివిధ సమస్యలతో మానసిక స్థైర్యాన్ని కోల్పోయిన వారితో సానుభూతితో మాట్లాడి ఆత్మహత్యలకు పాల్పడకుండా మనో ధైర్యాన్ని నింపాలి

దొంగతనాలు నివారణ కొరకు లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం సేవలను ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలి

గ్రామ/వార్డు మహిళా పోలీసులు నిర్వర్తించవల్సిన విధివిధానాలపై ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఎస్పీ గారు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి వారికి దిశానిర్దేశం చేశారు.

ఎస్పీ గారు మహిళా పోలీసులతో మాట్లాడుతూ గ్రామ/వార్డు సచివాలయం పరిధిలో ఎవరైనా ఆర్థిక సమస్యలతోనో, పరీక్షలో తప్పామనో, కుటుంబ సమస్యలు, భార్యభర్తలు తగాదాల వలనో, ప్రేమ విఫలమైందనో వంటి వివిధ కారణాల వల్ల తీవ్ర మానసిక స్థైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడబోయేవారిని గుర్తించి అట్టి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి సానుభూతితో మీకు మేము ఉన్నామనే ధైర్యాన్ని, భరోసాని కల్పించాలని, వారికి ప్రథమ చికిత్స కౌన్సెలింగ్ ద్వారా మానసిక ధైర్యాన్ని పొందేలా చెయ్యాలని, ఎవరైనా మానసిక స్థైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చి మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించేలా కృషి చెయ్యాలని సూచించారు.

గ్రామాల్లోని ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్థులు ఫేక్ లోన్ యాప్ ల మోసాలపై, అరాచకాలపై ఇంటింటికి వెళ్లి అవగాహనా కల్పించాలని, రుణ గ్రహీతల ఫోన్ల నుండి వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి దానిని దుర్వినియోగం చేయడం జరుగుతోందని, అదేవిధంగా వారి ఫోన్ల నుండి సేకరించిన ఫోటోలను మార్ఫింగ్ చేసి అస్లీలమైన ఫోటోలు మరియు వీడియోలను వారి ఫోన్లోని కాంటాక్ట్ నంబర్లకు పంపిస్తామని బెదిరిస్తుంటారని తెలియజెప్పి అట్టి లోన్ యాప్ లకు అకర్షితులవ్వకుండా ప్రజలకు చైతన్య పరచాలని సూచించారు. అలాగే ప్రజలు వివిధ సైబర్ మోసాల బారిన పడకుండా పూర్తి అవగాహనా కల్పించాలన్నారు.

గ్రామాల్లో ఉన్న సివిల్ వివాదాలు, భూ తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివాదాల పట్ల సమాచారం కల్గి ఉండి ఎప్పటికప్పుడు  పై అధికారులకు తెలియచేయాలని తద్వారా ఆ వివాదాలు క్రిమినల్ కేసులుగా పరిణమించకుండా ఉంటాయని స్పష్టం చేశారు.

దొంగతనాలు నివారణ కొరకు శివారు ప్రాంత అపార్టుమెంట్లు, ఇళ్లలో నివసించే వారు సి.సి కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా, ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లేవారు లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం (ఎల్.హెచ్.ఎం.ఎస్) సేవలను ప్రజలు వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలని ఎస్పీ గారు తెలియచేసారు.

మహిళా పోలీస్ లు వారి చేపట్టిన కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలు గురించి ఎప్పటికప్పుడు మహిళా పోలీస్ పోర్టల్ లో పొందుపరచాలని ఎస్పీ గారు ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వర రావు గారు, ఐటి కోర్ ఎస్సై కె. అజయ్ కుమారు పాల్గొన్నారు.







Mahila Police Portal
Home
Weekly Diary
Awareness Material
Know Your Police Station
Latest Updates
Watch on YouTube
PRAKASAM POLICE
PRAKASAM POLICE
PRAKASAM POLIC



Recording...
View
Participants (55)
SP PRAKASAM (Host, me)
camp office (Co-host)
PKM MUNDLAMUR PS
ADDOLSP
CI ONGOLE TALUKA PS
DSP DARSI PKM
DSP, DISHA WOMEN PS
IT CORE DARSI
KOTHAPATNAM PS
PKM_SI_KURICHEDU
MARKAPUR TOWN PS
Mute
Stop Video
Security
Participants
Chat
Share Screen
Raise Hand
Apps
More
End
Invite
Mute All